రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటారు.

– సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : జెండా ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్


యాదగిరిగుట్ట: మున్సిపల్ కార్యాలయంలో..


భువనగిరి : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి


భువనగిరి : కాంగ్రెస్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి


చౌటుప్పల్ : బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి


భువనగిరి : వంద ఫీట్ల జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే


వలిగొండ : తహసీల్దార్ కార్యాలయంలో..


మోత్కూర్ : మున్సిపల్ కార్యాలయంలో


అడ్డగూడూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


తుర్కపల్లి : జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య


మోటకొండూరు : గురుకుల పాఠశాలలో..


ఆత్మకూరు(ఎం): తహసీల్దార్ కార్యాలయంలో..


రాజాపేటలో..


బొమ్మలరామారం : ఎంపీడీఓ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట రూరల్: వంగపల్లిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి


భువనగిరి : మున్సిపల్ కార్యాలయంలో..


గుండాల: తహసీల్దార్ కార్యాలయంలో..


ఆలేరురూరల్ : మున్సిపల్ కార్యాలయంలో..


బీబీనగర్: ఎంపీడీఓ కార్యాలయంలో..


చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయంలో..


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


సంస్థాన్‌నారాయణపురంలో..


రామన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ కార్యాలయంలో..


భువనగిరి : మార్కెట్ కార్యాలయంలో..


భువనగిరి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎండీ జహంగీర్


ఆలేరురూరల్ : జాతీయ జెండా ఎగరవేస్తున్న జనగాం ఉపేందర్‌రెడ్డి

క్లుప్తంగా

పలువురికి ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని మొగిలిపాకలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జక్కుల శంకర్సయ్య, రమేష్, బీమనబోయిన నర్సింహ, భిక్షపతి, జడిగ భిక్షపతి, పబ్బు సత్తయ్య, మర్ల నర్సింహ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రానికి చెందిన బండి మహేష్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. 2002–03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం రూ. 14, 600లను మృతిడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమలో దేవరాయ రమేష్, కన్న సురేందర్‌రెడ్డి, రవి, సమ్మద్ పాషా పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ఇటీవల మృతి చెందిన మండలంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుడు వట్టిపల్లి వెంకటయ్య కుటుంబాన్ని గురువారం సర్పంచ్ బీమగాని రాములు పరామర్శించి రూ.20,000 ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంపత్, వెంకటేష్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు సహకరించాలని సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి కోరారు. పాఠశాలకు చెందిన 2001–02బ్యాచ్ పూర్వ విద్యార్థులు పోడియంలను, 2003–04బ్యాచ్ పూర్వ విద్యార్థులు క్రీడా పరికరాలను, 2004–05బ్యాచ్ విద్యార్థులు ప్లేట్లను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా విద్యార్థుల అల్పాహారం కోసం సర్పంచ్ రూ.15వేలు, ఇడెం శ్రీనివాస్ రూ. 5వేల నగదును అందజేశారు. సర్నేనిగూడెం ప్రాథమిక పాఠశాలలో వలంటీర్ వేతనం కోసం ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి రూ. 30వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం

వలిగొండ : మండలంలోని గోపారాజుపెల్లిలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ. 20వేల విరాళాన్ని గురువారం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు చిల్లర స్వామి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర, సత్తి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, ఐలయ్య, వనం జనార్దన్, కట్ట సురేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వలిగొండ : మండలంలోని నెమిలకాల్వకు చెందిన రేగు బీరప్పకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.36వేలు, మొర్రి భారతమ్మకు మంజూరైన రూ.60 వేల చెక్కులను గురువారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల భిక్షపతి, శ్రీనివాస్, మల్లేశం, లింగస్వామి, ముత్యాలు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో శివారెడ్డిగూడెం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అమ్మ హాస్పటల్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క అమృత ధర్మారెడ్డి, ఉసర్పంచ్ నారి రాజేందర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, సరసాని నర్సిరెడ్డి, మేకల రవీందర్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

హైవే దిగ్బంధాన్ని విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఫిబ్రవరి 12న నిర్వహించనున్న హైదరాబాద్–విజయవాడ హైవే దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చంద్రస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి, జీడిమెంట్ల రవీందర్, కానుగంటి శ్రీశైలం, వెంకటేశం, శంకర్, భీమయ్య, పెంటయ్య, శ్యామ్, నరేష్ తదితరులు ఉన్నారు.

క్రికెట్ కిట్టు అందజేత

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపెల్లిలో యూత్ సభ్యులకు పైళ్ల ఫౌండేషన్ సహకారంతో క్రికెట్ కిట్టును గురువారం ఎంపీటీసీ వెంకట్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బట్టు సాయి, బెల్లి నరసింహ, లింగయ్య తుర్కపల్లి, బట్టు నరేష్, బట్టు బిక్షం, బట్టు నవీన్ ,రామకృష్ణ, దాచా నవీన్ బట్టు మురళి పాల్గొన్నారు.

భోజనం ప్లేట్ల పంపిణీ

మోత్కూర్ : మండలంలోని దత్తప్పగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంప్లాయీస్ క్లబ్ ఆధ్వర్యంలో భోజన ప్లేట్లు , పాఠశాల ఉపాధ్యాయిని గాయత్రి స్నేహితులు టై,బెల్ట్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏలుగు శోభ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ల రావు, ఉపాధ్యాయులు నరేష్, గాయత్రీ దేవి పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు దూరం

మోత్కూర్ : పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం గణతంత్ర వేడుకలను విస్మరించారు. ఏడీఈ, ఈఆర్ఓ కార్యాలయాల వద్ద జాతీయ పతాకం ఎగురవేయానికి దిమ్మెలు, జెండా కర్రలు ఉన్నప్పటికీ ఎగురవేయకపోవడం గమనార్హం.


విద్యుత్ ఉపకార్యాలయం

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పైళ్ల ఆషయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలరాజు, బాతరాజు దశరథ, మలిగె నర్సింహ, రమేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళి

వలిగొండ : మండలంలోని సంగం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం డీఎస్పీ ఆధ్వర్యంలో పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షుడు దుబ్బ సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఉన్న పరిసరాలను శుభ్రం చేయకపోవడం తగదన్నారు. ఆయన వెంట బర్రె సాయి కుమార్,విఘ్నేష్, నరేందర్, ఎర్ర రాకేష్ పాల్గొన్నారు.

కళావేదిక ప్రారంభం

వలిగొండ : మండలంలోని గోకారంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్ ఏలే విశ్వనాథం జ్ఞాపకార్థం అతడి కుమారుడు ఏలే చంద్రశేఖర్ జ్యోతి రెడ్డి సహకారంతో నిర్మించిన కళావేదికను గురువారం ఎంపీపీ నూతి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్కపెల్లి మాధవి సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, యాదయ్య, రాదారపు మల్లేశం, మల్లేశం, శ్రీశైలం పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి రూ. 30వేల రుపాయల విలువ గల బహుమతులు అందజేశారు.

కుర్చీల బహూకరణ

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి తిరుపతి ప్రభాకర్ జయశ్రీ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గురువారం కుర్చీలను అందజేశారు. ఆలకుంట్ల నరసింహ భాగ్యమ్మలు వారి తండ్రి జ్ఞాపకార్థం ఫ్యాన్ అందిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ఎంపీటీసీ పాయలు కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రియాంక పాల్గొన్నారు.

విద్యార్థులు జాతీయ భావాలు పెంపొందించుకోవాలి

మోత్కూర్ : విద్యార్థులు జాతీయ భావాలు పెంపొందిచాలని మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్ తీపిరెడ్డి సావిత్రి అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ బి రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కవిత, నాయకులు కే ప్రకాష్ రాయుడు సోమిరెడ్డి, అన్నెపు వెంకట్ ,బోలే యాదగిరి , రాజు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

బొమ్మలరామారం : మండలంలోని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య గురువారం మల్యాల, హజీపూర్ గ్రామాలకు చెందిన పలువురికి వాటర్‌క్యాన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, ఆగంరెడ్డి, శ్రీనివాస్, రాజు, బాబు, శ్రీనివాస్, నర్సింహ నాయక్, శ్రీధర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పాల క్యాన్లు..

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన పాడి రైతులకు నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి గురువారం పాల క్యాన్లను పంపిణీ చేశారు.


పాల క్యాన్లను అందజేస్తున్న నార్మాక్స్ డైరెక్టర్

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు


రామన్నపేట : శివలింగానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శివపంచాయతన యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం సీతారామచంద్ర స్వామి పూజ, హనుమాన్ అభిషేకం, సహస్ర దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పొలాది యాదగిరి, సీత కృష్ణ, యాదగిరి, భోగ సిద్దిరాములు, గోలి యాదగిరి, బాల్‌నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పారిజాత పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలోని శ్రీ గౌరీ సహిత చంద్రశేఖరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. స్వర్ణసింహ బ్రహ్మకంకణ పురస్కృతులు శతాధిక ప్రతిష్ఠాచార్యులు బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేతన్న విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ


శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో నేతన్న విగ్రహం ఏర్పాటు కోసం గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, సీత శ్రీరాములు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రముఖ కవి ఎండీ సఫియోద్దీన్ అన్నారు. గురువారం పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో పీఎస్ అధ్యయన వేదిక, ఆవాజ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ అనే అంశం మీద నిర్వహించిన కవి సమ్మేళంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తులు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు కవులు, మేధావులు పాటు పడాలన్నారు. ఈకార్యక్రమంలో కవులు బలనర్సయ్య, దండమూడి శ్రీచరణ్, పి.చెన్నయ్య, పల్లెర్ల రమేష్ లతీఫ్, కాచరాజు జయప్రకాశ్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డు పొందిన తహసీల్దార్ వీరాబాయిని గురువారం స్థానిక నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, ఎంపీడీఓ బాలశంకర్, డిప్యూటీ తహసిల్దార్ మమత, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, మీడియా ప్రతినిధులు ఎం. ఏ షరీఫ్, ఎస్. లక్ష్మీనారాయణ, వనం ఉభయాకర్, ఎర్ర జగన్, చేరాల ప్రకాశ్, కేమ విష్ణు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

మోత్కూర్ : అమెరికా పర్యటనను ముగించుకుని తిరిగి విధుల్లో చేరిన ఎంపీడీఓ మనోహర్ రెడ్డిని గు రువారం మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహ రెడ్డి గురువారం సన్మానించారు. కార్యక్రమంలో రామ్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో గురువారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 110మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.


చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ట్రినిటీ పాఠశాల ఉపాధ్యాయులు

వైభవంగా గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

భువనగిరి : పట్టణంలోని అండాళ్‌నగర్‌లో శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం శ్రీ త్రిశక్తి మహా గాయత్రీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, హంస వాహన, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షవర్తివ్రతముచ శాంతి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం శ్రీకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ భువనేశ్వరాలయానికి భూమిపూజ నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందుమదవానంద శారదా క్షేత్ర పిఠాదిపతి మాధవానంద సరస్వతి స్వామి, ధ్యాన్‌ప్రస్థమ్ వ్యవస్థాపకుడు గురూజీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపీపీ నరాల నిర్మల, చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శ్యామ్ సుందర్‌రావ్, భాస్కర్‌రావు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తుర్కపల్లి: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ ప్రధాన కార్యదర్శి గుడిపాటి మధుసూదన్ అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు మద్దతుగా హత్ సే హత్ జోడో అభియాన్ పాదయాత్రను మండలంలోని బాబుల్ నాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. సామాన్యులు బతకలేని స్థితి ఉన్నారన్నారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, ముల్కలపల్లి ఎంపీటీసీ ప్రతిభ రాజేష్ నాయక్, రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, రఘు, పట్టు నాయక్, వెంకటేష్, పవన్ రాజ్, తుర్కపల్లి మాజీ సర్పంచ్ సామల వెంకటేష్, ఆకుల సతీష్, మహేందర్ రెడ్డి, చైతన్య రెడ్డి, కృష్ణ, రాములు నాయక్, రామ్ సింగ్, రాతిరాం నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, శివకుమార్, శారద, మౌర్య రాజేందర్,రాజేష్, అమలత, సురేష్, రాజేందర్, నవీన్ శ్రీధర్ కిరణ్, నెహ్రు పాండు, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తుర్కపల్లి : మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్